RNI NO. APTELL/ 2006/18110

**మంత్రి పొంగులేటి రాజీనామాకు హరీశ్ రావు డిమాండ్!**

మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలోని వాజ్‌పేయినగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా 22ఏ నిషేధిత భూముల సమస్య ఎదుర్కొంటున్న బాధితులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలు, 22A నిషేధిత జాబితా నిర్ణయం వల్ల రాష్ట్రంలో లక్షలాది మంది సాధారణ ప్రజల జీవితాలు నాశనమవుతున్నాయని హరీశ్ రావు మండిపడ్డారు. ఈ భూ వివాదాలు, నిషేధిత భూముల సమస్యలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

ప్రతి అక్షరం...

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షం....

**హుస్సేన్ సాగర్ లో మురుగు నియంత్రణ చర్యలు**

హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్ మునుపటి వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి హెచ్ఎండీఏ ప్రతిష్ఠాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న కాలుష్య సమస్యలను అధిగమించి, పర్యాటకులను ఆకట్టుకునేలా హుస్సేన్ సాగర్ సిద్ధం చేస్తోంది. ఈ ప్రాజెక్టులో భాగంగా సరస్సులోకి మురుగునీరు చేరకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. వారం రోజుల్లోనే కన్సల్టెన్సీని ఎంపిక చేసి, పనులను వేగవంతం చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే ఈ మాస్టర్ ప్లాన్ ప్రధాన లక్ష్యం.

నిజామాబాద్ సంపుటి : 20 సంచిక : 273 బుధవారం 19 ఆగష్టు 2026 పబ్లిషర్ : కొక్కు రవికుమార్ krk7018@gmail.com పేజీలు :4 రూ॥ 1/-




## విజయ్ రూటే సెపరేటు

### ఇతనేం సీఎం అయ్యా... పొద్దున్నే 4 గంటలకు లేపేస్తున్నాడు..

తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ 100 రోజుల పాలనను పూర్తి చేసుకున్నారు. అతి తక్కువ కాలంలోనే తనదైన మార్క్ నిర్ణయాలతో దూసుకుపోతున్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన తమ తొలి బడ్జెట్ లో సంక్షేమానికి విజయ్ పెద్ద పీట వేశారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను బడ్జెట్ ద్వారా కార్యారూపం ఇచ్చారు. ఈ క్రమంలోనే విజయ్ కు అత్యంత సన్నిహితంగా ఉండే మంత్రి ఆధవ్ అర్జున తమ యంగ్ సీఎం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆధవ్ అర్జున మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి విజయ్ రోజుకు దాదాపు 18 నుంచి 20 గంటల పాటు నిరంతరం శ్రమిస్తున్నారని వెల్లడించారు. తమ నాయకుడు ఉదయం 4 గంటలకే నిద్రలేచి మంత్రులకు ఫోన్లు చేస్తారన్నారు. 'ఏ ఏ శాఖల్లో ఏం జరుగుతోంది? పాలన ఎలా సాగుతోంది? అని నేరుగా ఆరా తీస్తారు.

2 లో

## హైదరాబాద్‌లో 25000 కిలోల కల్తీ నెయ్యి

హైదరాబాద్‌లో కల్తీ నెయ్యి తయారీ, విక్రయాలపై పోలీసులు, అధికారులు భారీగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 25.5 టన్నుల కల్తీ నెయ్యి, 8.7 టన్నుల క్రీమ్, 1,200 లీటర్ల పామాయిల్, 600 లీటర్ల వనస్పతి, డాల్డా సహా మొత్తం దాదాపు 36టన్నుల కల్తీనెయ్యి, తయారీ సామాగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నగర సీపీ సజ్జనార్ వెల్లడించారు.


స్కిమ్డ్ మిల్క్, క్రీమ్, పామాయిల్, వనస్పతి, గంజి, బొంబాయి రవ్వ తదితర పదార్థాలను కలిపి నెయ్యిని తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అనంతరం దానిని ఆవు నెయ్యి, దేశీ నెయ్యి పేరుతో మార్కెట్లో విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కల్తీ నెయ్యిని ఫంక్షన్లలో ఉపయోగించడంతో పాటు 'ప్యూర్ నెయ్యితో తయారు చేసిన స్వీట్లు' పేరుతో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ దీనిని వినియోగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. నగర వ్యాప్తంగా 130 నెయ్యి తయారీ, విక్రయ కేంద్రాలపై ఏకకాలంలో హైదరాబాద్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్‌కు చెందిన హెచ్-ఫాస్ట్ బృందాలు దాడులు నిర్వహించాయి. దాడుల్లో 30 కిలోల గంజి, నెయ్యి ఫ్లేవర్ కోసం ఉపయోగించే మూడు రకాల ఆరు బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి క్రీమ్‌ను తీసుకొచ్చి కల్తీ నెయ్యి తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. కల్తీ నెయ్యిని విక్రయిస్తున్న ప్యాకెట్లపై ఎలాంటి లేబుల్స్ లేవని అధికారులు తెలిపారు.






తయారీ తేదీ, గడువు తేదీ, తయారీదారు పేరు, కంపెనీ వివరాలు కూడా లేవని చెప్పారు. స్వాధీనం చేసుకున్న నెయ్యి నమూనాలను పరీక్షలకు పంపించినట్లు అధికారులు తెలిపారు. నెయ్యి నాణ్యతను గుర్తించేందుకు ఉపయోగించే =వీ ఝశ్రీబవలో మార్పులు కనిపించినట్లు వెల్లడించారు. పామాయిల్ కలపడం వల్ల ఈ విలువ పెరగడం, వనస్పతి వంటి పదార్థాలతో దాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కల్తీ నెయ్యి వినియోగం వల్ల గుండె సంబంధిత సమస్యలు, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. నెయ్యి తయారీకి వినియోగించకూడదని స్పష్టంగా పేర్కొన్న ఫ్లేవర్ బాటిళ్లను కూడా నెయ్యి తయారీలో ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. కల్తీ ఆహార పదార్థాలపై టీజీ సేఫ్‌తో సమన్వయం చేసుకుని మరిన్ని దాడులు నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు. తెలంగాణను కల్తీ ఆహారం నుంచి విముక్తి చేయడమే లక్ష్యంగా చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కల్తీ ఆహార తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.

## సిరిసిల్ల తలనొప్పి!



పట్టు సాధించేందుకు కేటీఆర్ తండ్లాట.. టూరిస్ట్ ఎమ్మెల్యే అంటూ బీజేపీ, కాంగ్రెస్ పోటాపోటీ నిరసనలు..

2 లో



## విద్యార్థులపై దాడి వ్యవహారం.. సుప్రీం సంచలన నిర్ణయం.. విచారణకు హైపవర్ కమిటీ!

దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో నిర్వహించిన విద్యార్థుల నిరసనపై పోలీసులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారనే ఆరోపణలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలీసుల అతిక్రమణలు, దౌర్జన్యాలపై సమగ్ర విచారణ జరిపేందుకు అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, రిటైర్డ్ డీజీపీ లేదా సీబీఐ విశ్రాంత డీజీ సభ్యులుగా ఉంటారని స్పష్టం చేసింది. ఈ కమిటీ ఏర్పాటుకు సంబంధించిన ఆదేశాలు బుధవారం వెలువడుతాయని ధర్మాసనం వెల్లడించింది. దిల్లీలో విద్యార్థులు చేపట్టిన నిరసనలపై పోలీసు చర్యను సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది.

2 లో

## సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేపై బండి సంజయ్ ఫైర్!

సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గేపై బండి సంజయ్ ఫైర్ అయ్యారు. వందేమాతరం గీతాన్ని సోనియా, ఖర్గే అవమానించడం దేశానికే సిగ్గు చేటు అని అన్నారు. భారతీయులు తలదించుకునేలా వ్యవహరించారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని నింపిన గీతం వందేమాతరం అని బండి సంజయ్ తెలిపారు. దేశభక్తిపైనా కాంగ్రెస్ సెన్సార్ విధిస్తోందా? వందేమాతరం చరిత్రను సోనియాగాంధీ తెలుసుకోవాలన్నారు. దేశం మారితే సరిపోదు.. దేశం విలువలు, సంస్కృతి, వేల ఏళ్ల చరిత్ర తెలిసి ఉండాలని ఫైర్ అయ్యారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదది.. ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. వందేమాతరం గీతాన్ని విని ఆనాడు బ్రిటీష్ భయపడిందని అన్నారు.వందేమాతరం పూర్తి గీతాన్ని చూసి ఈనాడు కాంగ్రెస్ వణుకుతోంది. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలను దేశం నుండి తరిమికొట్టాలని అన్నారు. వందేమాతరాన్ని కాంగ్రెస్ అవమానించడంపై రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకత్వం క్షమాపణ చెప్పాలి. ఎంఐఎం కు దేశభక్తి లేదు. ఇండియాపై పాకిస్తాన్ గెలిస్తే కరీంనగర్‌లో సంబురాలు చేసుకున్న నీచ చరిత్ర ఎంఐఎం నేతలదని ఫైర్ అయ్యారు.

## దళితులకు మూడెకరాలు.. కేసీఆర్ అట్టర్ ఫ్లాప్ ...!

టీఆరెస్ చీఫ్ కవిత భూ పంపిణీపై మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. భూ లక్ష్మీ పేరుతో ప్రతీ పేద కుటుంబానికి ఎకరం భూమి ఇస్తామని తన పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచారు. ఇదెలా సాధ్యమని అడిగిన వారికి ఆమె నుంచి ధీమాతో కూడిన సమాధానమొస్తుంది. తాము ప్రాక్టికల్ ఆలోచించి, అధ్యయనం చేసిన తరువాతనే , సాధ్యాసాధ్యాలపై నిపుణులు, మేధావులతో చర్చించిన పిమ్మటే ఈ నిర్ణయానికి వచ్చామని తెలిపారామె. ఆమె ఇది వరకే ప్రకటించిన పాంచజన్యంలోని ఉచిత ప్రైవేటు విద్య, ఉచిత ప్రైవేటు వైద్యం.. అనే స్కీంలు కూడా చర్చల్లోకి వచ్చాయి. వీటి సాధ్యాసాధ్యాలపై ప్రతిపక్షలు విమర్శలు గుప్పిస్తున్న తరుణంలోనే ఆమె ఈ భూ లక్ష్మీ పథక రచనను బహిర్గతం చేయడం రాజకీయంగా చర్చనీయాంశమవుతోంది. ఇదే క్రమంలో మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ వచ్చిన తరువాత తన పార్టీ మ్యానిఫెస్టోలో దళితులకు మూడెకరాలు ఇస్తామని హామీనిచ్చిన గెలిచిన అంశాన్ని కూడా ఇప్పుడు ప్రస్తావిస్తున్నాయి ప్రతిపక్షాలు. కేసీఆర్ ఈ మూడెకరాల పథకాన్ని కొనసాగించలేకపోయారు. కావాల్సినంత ప్రభుత్వ భూమి దొరకలేదు. కొనుగోలు చేద్దామన్నా.. విపరీతమైన ధరలు పెట్టి ప్రభుత్వం వాటిని కొనుగోలు చేసి దళితులకు ఇవ్వాలని అనుకోలేదు. అందుకే ఈ స్కీమ్‌ను ఆదిలోనే ఆపేశారు. దాదాపుగా రాష్ట్ర వ్యాప్తంగా ఓ రెండు వేల ఎకరాల వరకు పంపిణీ చేశారంతే. దీనిపై ప్రతిపక్షాలు అడగలేదు. ప్రభుత్వమూ పట్టించుకోలేదు. రెండో టర్మ్ అధికారంలోకి వచ్చిన తరువాత బీఆరెస్ పార్టీగా తన పార్టీ పేరును మార్చుకుని జాతీయ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన కేసీఆర్.. దళితుల అంశాన్ని దేశవ్యాప్త చర్చ చేయాలని భావించారు. అందుకే తాను ఫెయిలైన స్కీమ్ తాలూకు మచ్చ ఉండకూడదని, దళితబంధు స్కీమ్‌ను తెరపైకి తెచ్చారు. లబ్దిదారుల ఆర్థిక స్థితి ఎలాగైనా ఉండని, చివరకు వారు ప్రభుత్వ ఉద్యోగులైె ఉన్నాసరే, ప్రతీ కుటుంబానికి పది లక్షల వంద శాతం సబ్సిడీ రుణాన్ని ఇచ్చే దళితబంధు స్కీమ్‌ను ప్రవేశపెట్టారు.

## పేదలందరికీ ఎకరం జాగా ఇస్తామంటున్న కవిత.సాధ్యమా!?



2 లో

## ఎంపీలు, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు కలకలం. సుప్రీంకోర్టు సంచలన నివేదిక!



సుప్రీంకోర్టులో ప్రజాప్రతినిధులపై ఉన్న క్రిమినల్ కేసుల విచారణ అంశం మరోసారి దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. చట్టసభల్లోకి నేర నేపథ్యం ఉన్నవారు ప్రవేశించడం, వారిపై ఉన్న కేసులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లోనే ఉండిపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు పెద్ద సవాలుగా మారింది. ఎంపీలు, ఎమ్మెల్యేలపై నమోదైన కేసుల సత్వర పరిష్కారంపై సీనియర్ అడ్వకేట్ విజయ్ హన్సారియా నేతృత్వంలో సమర్పించిన

2 లో

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
బుధవారం
19 -08-2026

సంపాదకీయం

# రష్యన్ చమురు కొనవద్దని అమెరికా బెదిరింపు

రష్యాపట్ల పశ్చిమ దేశాలు అనుసరిస్తున్న అర్థం లేని శత్రుత్వ వైఖరికి ఇప్పటికే అటు ఉక్రెయిన్, ఇటు రష్యా చాలా మూల్యాన్ని చెల్లించాయి. ఇంకా చెల్లిస్తూనేవున్నాయి. ఇన్ని ప్రాణాలను బలి తీసుకోవడం సబబేనా అన్న సవాలు ఎదురైనప్పుడు సమర్థించుకోవడానికి ఈ దేశాలు రష్యా దుర్రాకమణ వ్యూహాన్ని తిప్పికొట్టవలసిన అవసరం ఉందంటూ సాకు చూపుతున్నాయి. కానీ అటువంటి ఆరోపణకు ఎటువంటి ఆధారాలూ లేవు. ఈ యుద్ధం వెనుక పశ్చిమ దేశాల వ్యూహం ఒక్కటే. సోవియట్ యూనియన్ కూలిపోయిన తర్వాత రష్యాలో అపారంగా ఉన్న సహజ వనరులను కొల్లగొట్టడమే ఆ వ్యూహం. వ్లాడిమిర్ పుతిన్ అధికారం చేపట్టాక అటువంటి ఎత్తులు పని చేయడం లేదు. అందుకే ఈ విధంగా ఉక్రెయిన్ ను ఎగదోసి యుద్ధానికి పురికొల్పాయి సామ్రాజ్యవాద దేశాలు. ఉక్రెయిన్ యుద్ధాన్ని సాకుగా చూపించి రష్యా కు వ్యతిరేకంగా అమెరికా ఏకపక్షంగా ఆంక్షలు ప్రకటించింది. రష్యా నుండి ఏ దేశమైనా గనుక చమురును కొనుగోలు చేస్తే ఆ దేశం మీద 100 శాతం వరకూ అపరాధ సుంకాన్ని విధించేందుకు అమెరికన్ ప్రభుత్వానికి అధికారం ఇస్తూ తాజాగా ఆగస్టు 7 న అమెరికన్ సెనేట్ ఒక తీర్మానాన్ని చేసింది. దానికి అనుకూలంగా 86, వ్యతిరేకంగా 11 ఓట్లు పడ్డాయి. రష్యా నుండి ప్రస్తుతం చమురును గణనీయమైన పరిమాణంలో కొనుగోలు చేస్తున్న అయిదు దేశాలను ఈ తీర్మానం తన లక్ష్యంగా చేసుకుంది. ఆ దేశాలు ఇవి–ఇండియా, చైనా, హంగేరీ, స్లోవాకియా, అజర్బైజాన్. ఉక్రెయిన్ మీద సాగిస్తున్న యుద్ధానికి కావలసిన ధనాన్ని ఈ చమురు అమ్మకాల ద్వారా రష్యా సమకూర్చుకుంటోందని, అందుచేత అక్కడినుంచి చమురు కొనుగోలు చేయడం అంటే రష్యా పై తాము విధించిన ఆంక్షలను ఉల్లంఘించడమేనని అమెరికన్ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ మధ్య కాలంలో ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా మరింత ఎక్కువగా కూరుకుపోయింది. అందుకే ఉక్రెయిన్ బరితెగింపు మరింత ఎక్కువైంది. ఈ మధ్య రష్యన్ భూభాగంలోకి బాగా చొచ్చుకునిపోయి ఉక్రెయిన్ విమానాలు దాడులు చేయగలుగుతున్నాయంటే దానికి కారణం అమెరికన్ గూఢచర్యం ద్వారా అది చాలా ముఖ్యమైన సమాచారాన్ని పొందగలగడమే. యూరప్ దేశాల శత్రుపూరిత వైఖరి కూడా ఏమాత్రమూ తగ్గలేదు. జర్మనీ ఈ మధ్య తన సైనిక వ్యయాన్ని బాగా పెంచడం కూడా తోడైంది. ఈ కారణాల రీత్యా, ఉక్రెయిన్ యుద్ధం మరింత ఎక్కువగా కొనసాగుతోంది. ఈ యుద్ధం అణుయుద్ధంగా పరిణమించే ప్రమాదం కూడా పెరిగింది. రష్యాపట్ల పశ్చిమ దేశాలు అనుసరిస్తున్న అర్థం లేని శత్రుత్వ వైఖరికి ఇప్పటికే అటు ఉక్రెయిన్, ఇటు రష్యా చాలా మూల్యాన్ని చెల్లించాయి. ఇంకా చెల్లిస్తూనేవున్నాయి. ఇన్ని ప్రాణాలను బలి తీసుకోవడం సబబేనా అన్న సవాలు ఎదురైనప్పుడు సమర్థించుకోవడానికి ఈ దేశాలు రష్యా దుర్రాకమణ వ్యూహాన్ని తిప్పికొట్టవలసిన అవసరం ఉందంటూ సాకు చూపుతున్నాయి. కానీ అటువంటి ఆరోపణకు ఎటువంటి ఆధారాలూ లేవు. ఈ యుద్ధం వెనుక పశ్చిమ దేశాల వ్యూహం ఒక్కటే. సోవియట్ యూనియన్ కూలిపోయిన తర్వాత రష్యాలో అపారంగా ఉన్న సహజ వనరులను కొల్లగొట్టడమే ఆ వ్యూహం. వ్లాడిమిర్ పుతిన్ అధికారం చేపట్టాక అటువంటి ఎత్తులు పని చేయడం లేదు. అందుకే ఈ విధంగా ఉక్రెయిన్ ను ఎగదోసి యుద్ధానికి పురికొల్పాయి సామ్రాజ్యవాద దేశాలు. ఇలా ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతూనేవుంది, పశ్చిమ దేశాలు రష్యాపై ఏకపక్షంగా ఆంక్షలను విధిస్తూనేవున్నాయి. కానీ అవే దేశాలు అదే రష్యా నుంచి సహజ వనరులను కొనుగోలు చేస్తూనేవున్నాయి. అమెరికా అనుసరిస్తున్న వైఖరి లో నిజాయితీ లేని తనం బలంగా కనిపిస్తోంది. రష్యా నుండి కొనుగోళ్ళు చేయవద్దంటూ ఇండియాను, తక్కిన దేశాలను ఒ త్తిడి చేస్తూనే, మరోవైపు అమెరికాయే స్వయంగా రష్యా నుండి దిగుమతులను కొనసాగిస్తోంది. 2021 నాటికి అమెరికా రష్యా నుండి 1700 కోట్ల డాలర్ల ముడిచమురును దిగుమతి చేసుకునేది. దానిని తర్వాత నిలిపివేసిన మాట వాస్తవమే. కానీ ఇప్పటికీ రష్యా నుండి కొన్ని కీలక సరుకులను దిగుమతి చేసుకుంటూనేవుంది. ఆ దిగుమతులు తగ్గుతున్నది కూడా ఏమీ లేదు. వాస్తవానికి 2021 తర్వాత రష్యా నుండి ఎరువులు, పల్లాడియం, యురేనియం అనే మూడు ముఖ్యమైన సరుకుల దిగుమతి పెరిగింది. అమెరికా రష్యా నుండి దిగుమతి చేసుకునే మొత్తం సరుకుల్లో ఈ మూడూ దాదాపు 90 శాతం ఉంటాయి. డొనాల్డ్ ట్రంప్ " అమెరికా రష్యాతో ఎటువంటి వ్యాపారమూ చేయడం లేదు" అని చేసిన ప్రకటన కు ఇది పూర్తి విరుద్ధంగా ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ఒకపక్క కొనసాగుతున్నప్పుడే అమెరికా తన చమురు వ్యాపారాన్ని విస్తరించాలని ప్రయత్నిస్తోంది. ఇదే అమెరికా వాస్తవ వ్యూహం. అదే సమయంలో రష్యా నుండి తనకు అవసరమైన సరుకులను దిగుమతి చేసుకుంటూనేవుంది. ఇంకా రష్యన్ భూ భాగంలో ఉన్న సహజ వనరులను ఎలాగైనా కొల్లగొట్టాలన్న ప్రయత్నాలనూ కొనసాగిస్తోంది. అక్కడ ఉన్న చమురు, సహజ వాయువుల నిల్వల మీద కూడా అమెరికా కన్ను వేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం కన్నా అమెరికా నుంచి కొనుగోలు చేయడం ఇండియా వంటి దేశానికి పెను భారంగా ఉంటుంది. ప్రస్తుతం తాను ఎదుర్కొంటున్న ఆంక్షలను తట్టుకోడానికి రష్యా చమురు మీద డిస్కౌంట్ ఇస్తోంది. అటువంటి డిస్కౌంట్ ఏదీ లేని సాధారణ పరిస్థితుల్లో కూడా రష్యా నుంచి కొనే బదులు అమెరికా నుండి చమురు కొనుగోలు చేయడం వల్ల మన దేశం మీద ఏటా 900 నుండి 1200 కోట్ల డాలర్ల మేరకు – అంటే దాదాపు 1,15,000 కోట్ల రూపాయల మేరకు అదనంగా భారం పడుతుంది. నిజానికి ఇండియా ఇటీవలిదాకా తన చమురు కొనుగోళ్లలో 35 నుండి 40 శాతం దాకా రష్యా నుండి కొనుగోలు చేసింది. అంతర్జాతీయ ధరల కన్నా తక్కువకే రష్యా అమ్మజూపడం వల్ల మన దేశం 1700 కోట్ల డాలర్ల మేరకు విలువైన విదేశీ మారక ద్రవ్యం ఆదా అయింది. ఇప్పుడు అమెరికా బెదిరింపులకు లొంగితే మన దేశం చాలా ఎక్కువ ధరకు అమెరికన్ చమురును కొనవలసివస్తుంది. యుద్ధం కారణంగా రష్యా డిస్కౌంట్ కు అమ్మజూపుతున్నప్పుడు ఆ దేశం నుండి కొనుగోలు నిలిపివేయడం మనకు మరింత భారం కానుంది. ఈ డిస్కౌంట్ ద్వారా నిజానికి రష్యా అమెరికన్ ఆంక్షలను ఎదుర్కొంటూనే తన చమురు మార్కెట్ ను పెంచుకోగలిగింది. దానిని కట్టడి చేయడం అమెరికా లక్ష్యం. అందుకోసం ఇతర దేశాలకు నష్టం వాటిల్లినా అది పట్టించుకోదు. రష్యన్ చమురు కొనుగోలు నిలిపివేస్తే భారతదేశంలో అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. మొదటి కారణం– చమురు దిగుమతి ఖరీదు పెరగడం, దానిని వినియోగదారులమీద మోపడం వల్ల పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణాన్ని పెంచడం జరుగుతుంది. రెండవ కారణం– చమురు కొనుగోలుకు వెచ్చించవలసిన విదేశీ మారకద్రవ్యం పెరుగుతుంది. ఎక్కువ మొత్తంలో డాలర్లు బైటకు పోతాయి. అప్పుడు రూపాయి మారకపు విలువ డాలర్ తో పోల్చితే మరింత తగ్గుతుంది. అప్పుడు ఇతర దిగుమతుల ధరలు మరింత పెరుగుతాయి. ఈ ద్రవ్యోల్బణాన్ని నివారించడానికి ప్రభుత్వం చమురు ధరల అదనపు భారాన్ని సబ్సిడీ ద్వారా తానే భరించవచ్చు. కానీ అప్పుడు ఇతర పద్దులమీద ప్రభుత్వం చేసే ఖర్చు తగ్గిపోతుంది. ప్రజల కొనుగోలు శక్తి మీద మరో రూపంలో దాడికి అది దారి తీస్తుంది. అదే విధంగా అమెరికన్ చమురు కొనుగోలు కోసం ప్రభుత్వం తనవద్ద ఉన్న విదేశీ మారక నిల్వలనుండి ఖర్చు చేయవచ్చు. కానీ అది రూపాయి మారకపు విలువ భవిష్యత్తు లో మరింత పడిపోనుంది అన్న స్పెక్యులేషన్ కు దారి తీసి సమస్యలు సృష్టించవచ్చు. ఎలా చూసినా రష్యా నుండి కొనుగోలు మానేసి అమెరికా నుండి కొనుగోలు చేయడం మన దేశ ప్రజలకు భారంగా మారుతుంది. ఎలాగైనా సరే రష్యాలోని సహజవనరుల మీద పెత్తనం సంపాదించాలనే అమెరికా వ్యూహం అటు ఉక్రెయిన్, రష్యా దేశాల్లో వేలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటోంది. ఇటు అదే సమయంలో కోట్లాది భారత ప్రజల బ్రతుకులనూ భారంగా మారుస్తోంది.

# సిరిసిల్ల తలనొప్పి..

రాష్ట్ర రాజకీయాల్లో తలమునకలై ఉన్న కేటీఆర్‌కు, సొంత నియోజకవర్గం పెద్ద తలనొప్పిగా మారింది. కేసీఆర్ ఇక్కడ మొత్తం బాధ్యతలు మీదేసి ఫామ్‌హౌజ్‌కే పరిమితమైన నేపథ్యంలో.. అంతా తానై వ్యవహరిస్తున్నాడు రామన్న. ఓ వైపు రేవంత్ రోజుకో రీతిన కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్నాడు. అయితే కేసీఆర్.. లేదా కేటీఆర్.. చివరగా హరీశ్.. ఈ ముగ్గురిని తిట్టని రోజు లేదు సీఎంకు. ఏ సభ పెట్టినా వీరి తిట్లతోనే ఆరంభమై.. ముగుస్తున్నది. ఇలాంటి సమయంలో రాష్ట్ర రాజకీయల్లో తన పట్టు నిలుపుకునేందుకు, సర్కార్ వైఫల్యాలు ఎండగట్టేందుకు, సోషల్ మీడియా టీమ్‌ను ఉరుకులు పరుగులు పెట్టేంచేందుకు ఇక్కడే సమయం సరిపోవడం లేదు కేటీఆర్‌కు. అంత బిజీగా ఉన్నాడు మరి ఇక్కడి రాజకీయాల్లో. కానీ ఇంట గెలిచి రచ్చ గెలవాలనే సూత్రాన్ని మరిచాడు ఈ బిజీలో రామన్న. తన సొంత నియోజకవర్గం సిరిసిల్లలో కేటీఆర్‌కు పొగబెట్టే కార్యక్రమం ఉధృతంగా సాగుతోంది. కవిత దీనికి ఆజ్యం పోశారు. టూరిస్ట్ ఎమ్మెల్యే అని నామకరణం చేశారు అక్కడికి వెళ్లి. ఆ తరువాత నేరెళ్ల బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆమె.. నేరుగా కేటీఆర్‌ను టార్గెట్ చేశారు. దీంతో వెంటనే అలర్టయ్యాడు కేటీఆర్. కంటి వెలుగు పథకాన్ని అక్కడ ప్రారంభించాడు. బీఆరెస్ పార్టీ ఫండ్‌ను ఉపయోగించి ఆ పథకానికి నాంది పలికారు. తరువాత జిల్లా మొత్తంగా దీన్ని అమలు చేస్తానని ప్రకటించాడు. అక్కడి జనంతో పెరుగుతున్న గ్యాప్‌ను పూడ్చుకునేందుకే కంటి వెలుగు పథకంతో వచ్చాడని రాజకీయాల్లో చర్చ మొదలైంది. పథకం ప్రారంభించి పోతే అయిపోతుందా? అప్పుడు ఎన్నికల్లో ఏమన్నావు..? వారానికి రెండు రోజులు ఇక్కడే బస చేసి సమస్యలను పరిష్కరిస్తానన్నావ్.. ఏమైంది..! అని నిలదీస్తున్నారు కాంగ్రెస్, బీఆరెస్ శ్రేణులు. ఇప్పుడు ఈ రెండు పార్టీలో పోటీలు పడి సిరిసిల్లలో నిరసనలు తెలుపుతున్నారు. కవిత పెట్టిన టూరిస్ట్ ఎమ్మెల్యే నామకరణాన్ని వీరు ఇలా కొనసాగిస్తున్నారన్నమాట. ఇవాళ బీజేపీ శ్రేణులు.. కేటీఆర్ అసలు నియోజకవర్గానికే రావడం లేదని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం మరోసారి చర్చకు వచ్చింది ఈ అంశం. వారానికి రెండు సార్లేమో గానీ.. ఆరు నెలలకు రెండు సార్లు కూడా రావడం లేదని బీజేపీ నేతలు నిలదీస్తున్నారు.

# దళితులకు మూడెకరాలు.. కేసీఆర్ అట్టర్ ఫ్లాప్ ...!

కేవలం ఇది తన జాతీయ రాజకీయల ఎంట్రీ కోసమేననే విషయాన్నిప్రజలు తొందర్లోనే గమనించారు. కానీ ఈ పథకం వల్ల బీసీ వర్గాలు తీవ్రంగా మండిపడ్డాయి కేసీఆర్ ఆలోచనపై. మరోవైపు ఈ స్కీమ్ బీఆరెస్ ఎమ్మెల్యేలకు, నాయకులకు కమీషన్లు అందించే పథకంగా పక్కదారి పట్టి బద్నాం చేసింది బీఆరెస్‌ను.

అయితే ఇప్పుడు కవిత కూడా భూముల అంశాన్ని లేవనెత్తుతున్నారు. గతంలో కేసీఆర్ మూడెకరాల అంశాన్నీ ఆమె గుర్తు చేసి.. భూముల సేకరణ.. పంపిణీ పెద్ద సమస్య కాబోదంటున్నారు. సోషల్ జస్టిన్ జరగాలంటే...మళ్లీ ల్యాండ్ రీ డిస్ట్రిబ్యూషన్ జరగాల్సిందేనంటున్న కవిత.. తాముఅధికారం లోకి వచ్చాక ఎకరం భూమి పంచుతామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడే ఆ పనిచేయాలని డిమాండ్ చేయడం మూలంగా రేవంత్ సర్కార్‌పై ఒత్తిడి పెంచుతున్నారు. పేదల భూములను లాక్కుంటామంటే మాత్రం ఊరుకునేది లేదన్న ఆమె.. కుటుంబానికి ఎకరం భూమి పంచే అవకాశం ఉందన్న లెక్కలు చూసుకున్న తర్వాతే భూ లక్ష్మి పథకం గురించి మాట్లాడుతున్నానని క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం వద్ద 60 లక్షల ఎకరాలు ఉందని, భూదాన్ భూములు కూడా ఉన్నాయని, భూదాన్ భూముల్లో దాదాపు లక్ష ఎకరాలు ఎక్కడకు పోయాయో లెక్క లేకుండా చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో కుటుంబానికి ఎకరం భూమి పంచేందుకు ఉందని, కానీ ప్రభుత్వాలకు మనసు లేదని ఆమె కేసీఆర్, రేవంత్ సర్కార్లను విమర్శించారు.

సీడ్ కంపెనీలకు బినామీ పేర్లతో వేలాది ఎకరాలు ఉన్నాయని, ప్రభుత్వం సిన్సియర్ గా ఆలోచిస్తే భూమి ఇవ్వవచ్చునని, తాను ఇదే తరహాలో ఆలోచించి ఎకరా చొప్పున భూమి ఇచ్చేందుకు ప్రణాళికలు వేశామని చెప్పడం ద్వారా అది మాతో సాధ్యమవుతుందనేలా ఆమె ప్రకటించుకున్నారు.

# విద్యార్థులపై దాడి వ్యవహారం.. సుప్రీం సంచలన నిర్ణయం.. విచారణకు హైపవర్ కమిటీ!

ఇందుకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సీజేఐ వ్యాఖ్యానిస్తూ.. దౌర్జన్యానికి ఎలాంటి సమర్థనా లేదన్నారు. అందుకే పూర్తి స్థాయిలో ఆధారాలను పరిశీలించడానికి ఒక హైపవర్ కమిటీని నియమిస్తున్నట్లు స్పష్టం చేశారు. కమిటీలో నియమించేందుకు ఒక విశ్రాంత సీబీఐ డీజీ, అలాగే సదరు సంఘటనతో ఎలాంటి సంబంధం లేని ఒక విశ్రాంత రాష్ట్ర డీజీపీ అంగీకారం తీసుకున్నట్లు ధర్మాసనం వెల్లడించింది.

వీరిద్దరూ ఎంతో సమర్థులని, వారి పేర్లను ప్రస్తుతానికి బహిర్గతం చేయడం లేదని సీజేఐ తెలిపారు. వీరిద్దరిలో ఎవరిని కమిటీలో ఉంచాలో తమకు తెలియజేయాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులకు ధర్మాసనం సూచించింది. ఈ కమిటీకి కావలసిన పూర్తి మౌలిక వసతులను సుప్రీంకోర్టే స్వయంగా కల్పిస్తుందని ధర్మాసనం తెలిపింది. బాధితులు ఎవరు వచ్చినా కమిటీ వారికి వెంటనే అవకాశం ఇచ్చి వారి వాదనలు వింటుందని స్పష్టం చేసింది. కమిటీ సమర్పించే నివేదికలు, సిఫార్సుల ఆధారంగా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఢిల్లీ నిరసన సమయంలో మహిళా విద్యార్థులపై జరిగిన లైంగిక వేధింపులు, అసభ్యకర ఆన్‌లైన్ పోస్టింగ్స్, బాధితులపై చూపిన వివక్షను ఈ కమిటీ ప్రధానంగా పరిశీలిస్తుందని కోర్టు తెలిపింది. ఇదిలాఉంటే అప్పట్లో ఒక మహిళా నిరసనకారు పట్ల పోలీసు దారుణంగా ప్రవర్తించినట్లు ఉన్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు సైతం వచ్చాయి. అదే సమయంలో పెల్లెట్ తుపాకులను నిరసనకారులపై ఉపయోగించడం కూడా దేశవ్యాప్తంగా అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.

# ఎంపీలు, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు కలకలం.

22వ అమికస్ క్యూరీ నివేదిక, అలాగే అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ గణాంకాలు అనేక దిగ్భ్రాంతికరమైన వాస్తవాలను వెలుగులోకి తెచ్చాయి. అమికస్ క్యూరీ సుప్రీంకోర్టుకు సమర్పించిన వివరాల ప్రకారం దేశవ్యాప్తంగా ప్రజాప్రతినిధులపై ఏకంగా 4,192 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో దశాబ్దానికి పైగా మూలనపడి ఉన్న కేసులు 519 కాగా, 5 నుంచి 10 ఏళ్లుగా నలుగుతున్న కేసులు 754 వరకు ఉన్నాయి. పదవుల్లో ఉన్న సిట్టింగ్ ఎంపీలపై 335, సిట్టింగ్ ఎమ్మెల్యేలపై 1,222 కేసులు విచారణ దశలో ఉన్నాయి. అంతేకాకుండా మాజీ ఎంపీలపై 269, మాజీ ఎమ్మెల్యేలపై 1,339 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మరో 700 కేసుల్లో పోలీసు దర్యాప్తు ఇంకా పూర్తికాకపోగా, వాటిలో 360 కేసులు మూడేళ్లకు పైగా ఇన్వెస్టిగేషన్ దశలోనే ఉండిపోవడం గమనార్హం. ఎడిఆర్ నివేదిక ఆధారంగా లోక్‌సభలోని మొత్తం 543 మంది సభ్యుల్లో 251 మందిపై ఏదో ఒక క్రిమినల్ కేసు నమోదై ఉంది. వీరిలో 170 మందిపై అత్యంత తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉండటం గమనార్హం. ఇక రాజ్యసభ విషయానికి వస్తే.. మొత్తం 233 మంది సభ్యుల్లో 75 మందిపై క్రిమినల్ కేసులు ఉండగా, 40 మందిపై తీవ్రమైన కేసులు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల చట్టసభల్లో కూడా ఇదే తరహా పరిస్థితి కనిపిస్తోంది. తెలంగాణలోని 17 మంది లోక్‌సభ ఎంపీల్లో 14 మందిపై కేసులు ఉండగా, 12 మందిపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని 25 మంది ఎంపీల్లో 13 మందిపై కేసులు, 9 మందిపై తీవ్ర కేసులు ఉన్నట్లు ఎడిఆర్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అసెంబ్లీల విషయానికొస్తే, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోని 174 మంది ఎమ్మెల్యేల్లో 138 మందిపై కేసులు నమోదయ్యాయి. తెలంగాణ అసెంబ్లీలోని 119 మంది ఎమ్మెల్యేల్లో 81 మందిపై కేసులు ఉండగా, అందులో 58 మందిపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నాయి. ఈ కేసుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా మరణశిక్ష లేదా జీవిత ఖైదు పడే అవకాశం ఉన్న తీవ్రమైన నేరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ తర్వాత 5 ఏళ్లు అంతకంటే ఎక్కువ శిక్ష పడే కేసులను ప్రాధాన్యతా క్రమంలో విచారించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.

## విజయ్ రూటే సెపరేటు! ఇతనేం సీఎం అయ్యా..

# పొద్దున్నే 4 గంటలకు లేపేస్తున్నాడు..

ప్రజా సంక్షేమం కోసమే ఆయన సమయాన్ని పూర్తిగా వెచ్చిస్తున్నారు. విజయం సాధించా మన్న అహంకారం మా ప్రభుత్వంలో ఎవరికీ లేదు' అని అర్జున పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల్లో భారీ మెజారిటీ వచ్చినప్పటికీ విజయ్ సంబరాలకు దూరంగా ఉన్నారని మంత్రి ఆధవ్ అర్జున అన్నారు.

ఆయన ఈ విజయాన్ని తలకు ఎక్కించు కోకుండా బాధ్యతగా మసలుకుం టున్నారని పేర్కొన్నారు. 'ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి నేను ఆయనను సచివాల యంలో ప్రతిరోజూ చూస్తున్నాను. విజయ్ ఒక 'రాజకీయ సన్యాసి' లా కనిపిస్తారు. విజయాన్ని వేడుకగా జరుపుకోవడం కంటే.. తదుపరి ఏం చేయాలి? ఏ శాఖలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి? వాటిని ఎలా పరిష్కరించాలి? అనే దానిపైనే ఆయన నిరంతరం ఆలోచిస్తున్నారు' అని వివరించారు. తమ ప్రభుత్వంలో అవినీతిని ఉపేక్షించేదే లేదని మంత్రి అన్నారు. తొలి 100 రోజుల పాలనలోనే పారదర్శకతను పెంచేందుకు విజయ్ ప్రభుత్వం బలమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. అయితే దశాబ్దాలుగా వ్యవస్థలో పేరుకుపోయిన కిందిస్థాయి అవినీతిని ఒక్కసారిగా తుడిచి పెట్టడం సవాలుతో కూడుకున్న విషయమని ఆయన అంగీకరించారు. సీఎం స్థాయి నుంచి మార్పునకు శ్రీకారం చుట్టామని, నిధుల దుర్వినియోగాన్ని తక్షణమే ఆపాలని అధికారులను విజయ్ గట్టిగా ఆదేశించినట్లు అర్జున వెల్లడించారు.

# తెలంగాణ రైతులకు బిగ్ బ్రేకింగ్.. ఆగస్ట్ 19 డెడ్‌లైన్.. అర్జెంట్‌గా ఇలా చేయండి.. లేదంటే డబ్బులు రావు..!

తెలంగాణ రైతులకు బిగ్ బ్రేకింగ్ న్యూస్.. రాష్ట్రం ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. 2026–27 వానాకాలం సీజన్‌లో సన్న వడ్లు సాగు చేస్తున్న రైతులు అలర్ట్ గా ఉండాల్సిన సమయం.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే తమ వివరాలను ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయించుకోండి. ఇదే విషయాన్ని వ్యవసాయ శాఖ కూడా సూచించింది. ఆగస్ట్ 19లోగా ఈ ప్రాసెస్ చేయాలని సూచించింది. ఇలా రిజిస్టర్ చేసుకున్న రైతులకు మాత్రమే సన్న వడ్లపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందనుంది. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాతే పండించిన రైతులకు సన్న బియ్యం క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ అందుతోంది. విత్తనాలు కొన్న డీలర్ వద్దనే ఈ వివరాలను ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు. రైతులు విత్తనాలు కొనుగోలు చేశాక రసీదును డీలర్‌కు అందించాలి. ఆపై రైతు వివరాలతో పాటు సాగు చేస్తున్న వరి రకం ఏంటి అనేది కూడా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేస్తారు. అయితే, రిజిస్టర్ చేయించుకోని రైతులకు ఇబ్బందులు తప్పవు. ధాన్యం విక్రయించే విషయంలో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే రైతులు ఆలస్యం కాకుండా ఆగస్ట్ 19లోగా డీలర్‌ను సంప్రదించి తమ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవడం బెటర్. ఆన్‌లైన్‌లో రైతులు తమ వివరాలను రిజిస్టర్ చేయించుకోవాలి. లేదంటే వాళ్ల ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తీసుకోరు. ఇంకా ఒక రోజే సమయం ఉంది. ఆగస్టు 19లోగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోండి. అంతేకాదు.. బోనస్ కోసం 7 వరి రకాలను కూడా ప్రభుత్వం గుర్తించింది. ఆర్ఎన్ఆర్–15048 (తెలంగాణ సోనా), బీపీటీ–5204 (సాంబమసూరి), కేఎన్ఎం–1638 (కూనారం సన్నాలు), హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూజీఎల్–44 (సిద్ధి), కేఎన్ఎం–7715 రకాల్లో ఏదైనా సాగు చేస్తున్న రైతులు తప్పని సరిగా తమ వివరాలను రిజస్టర్ చేయించుకోవాలి. చీవషం

# అంగన్వాడీ సిబ్బందికి భారీ ఊరట.. ఇక రిటైర్మెంట్ బెనిఫిట్స్ డబుల్..

తెలంగాణలో పనిచేస్తున్న అంగన్వాడీ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రిటైర్మెంట్ సమయంలో అందించే సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం రెట్టింపు చేసింది. దీనికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేసింది. కొత్తగా అమలయ్యే నిబంధనల ప్రకారం.. 65 ఏళ్ల వయస్సు పూర్తి అయిన అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.1 లక్ష చొప్పున సర్వీస్ ఎండ్ బెనిఫిట్ లభించనుంది. అలాగే, 60 ఏళ్లు దాటాక స్వచ్ఛందంగా వైదొలిగే అంగన్వాడీ సిబ్బందికీ కూడా ఇదే ప్రయోజనం వర్తించనుంది.

కేంద్ర ప్రభుత్వం అందించే మిషన్ సక్షమ్ అంగన్వాడీ అండ్ పోషణ్ 2.0 మార్గదర్శకాల ప్రకారం.. అంగన్వాడీ సిబ్బంది రిటైర్మెంట్ వయస్సును గరిష్టంగా 65 ఏళ్లుగా నిర్ణయించారు. అదే గతంలో అంగన్వాడీ టీచర్లకు రూ.1 లక్ష, హెల్పర్లు, మినీ అంగన్వాడీ వర్కర్లకు రూ.50 వేలు ఉండేది. అయితే, ఇప్పుడు ఆ మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వం రెట్టింపు చేసింది. పెంచిన బెనిఫిట్స్ ప్రకారం.. అర్హత ఉన్న సిబ్బందికి చెల్లింపులు కూడా మొదలయ్యాయి. 2026–27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 2,572 మంది అంగన్వాడీ సిబ్బంది బ్యాంకు ఖాతాల్లో సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్ కింద మొత్తం రూ.15.61 కోట్లు జమ చేసినట్లు మహిళా, శిశు సంక్షేమ శాఖ వెల్లడించింది.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
బుధవారం
19 -08-2026

# నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉచిత



హైదరాబాద్:**ఆగస్ట్ 18,ప్రజాగళం:** తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్, సబ్-ఇన్స్పెక్టర్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకుల కోసం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉచిత పోలీస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్క్రీనింగ్ పరీక్ష వివరాలు తేదీ: 23-08-2026, ఆదివారం సమయం: ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు - నిజామాబాద్ డివిజన్: విజయ రూరల్ ఇంజనీరింగ్ కాలేజ్, మాక్లూర్ పోలీస్ స్టేషన్ - ఆర్మూర్ డివిజన్: క్షత్రియ ఇంజనీర్ కాలేజ్ - బోధన్ డివిజన్: జూనియర్ ఇంటర్ డిగ్రీ కాలేజ్ స్క్రీనింగ్ పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో 200 మార్కులకు నిర్వహించనున్నారు. శిక్షణ వివరాలు స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు 01-09-2026 నుంచి 31-10-2026 వరకు రెండు నెలలపాటు శిక్షణ అందించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు శిక్షణ కొనసాగుతుంది. రెండు నెలల శిక్షణ కాలంలో 10 గ్రాండ్ టెస్టులు నిర్వహించడంతో పాటు అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేయనున్నారు. దరఖాస్తు విధానం అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అందించే +శీశీస్త్రశ్రీవ ఖీశీతీఎ లింక్/ు= కోడ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఈ శిక్షణ కార్యక్రమం పూర్తిగా ఉచితం. ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. మరిన్ని వివరాల కోసం: క్రాంతి -- 9951943656, 8712533273 నంబర్లను సంప్రదించవచ్చు.

# పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం...

-ఆలూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల 2వ విడత ప్రొసీడింగ్ కాపీలు అందజేత...



ఆలూర్ **ఆగస్ట్ 18,ప్రజాగళం:** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆలూర్ సర్పంచ్ ముక్కెర విజయ్ అన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో 34 ఇళ్లు మంజూరు కావడంతో, మంగళవారం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముక్కెర విజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి కృషితో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇల్లు లేని అర్హులైన నిరుపేదలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీతో పాటు ఇతర సామాజిక వర్గాలకు ప్రభుత్వం రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. పథకం కింద ప్రభుత్వం నిర్ణయించిన విధంగా దశలవారీగా నిధులను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నారాయణ, చిరంజీవి, భాస్కర్, మహేష్, ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైస్ మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉదయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి , నవనీత్ ,బీరయ్య, రాము తదితరులు పాలుగోన్నారు.

# వన మహోత్సవంలో భాగంగా 2వ వార్డులో మొక్కల పంపిణీ

## -మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు

హైదరాబాద్:**ఆగస్ట్ 18,ప్రజాగళం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గోనే లహరి రఘు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. హరితవనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉపేందర్, బండారి శాల ప్రసాద్, నవీన్, వార్డు కౌన్సిలర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలెంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



మోర్తాడ్ **ఆగస్ట్ 18,ప్రజాగళం:** మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బహుజన రక్షకుడిగా, పీడిత ప్రజల విముక్తికై పోరాడిన పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొక్కుదెబ్బ మండల అధ్యక్షుడు పండరి గౌడ్, గ్రామ సర్పంచ్ రాధ-రవి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ - జేఎసి కన్వీనర్ ఉమేష్ మహారాజ్ పాల్గొన్నారు. వారితో పాటు ప్రముఖ నాయకులు అబ్బుల రామగౌడ్, అబ్బుల మధు గౌడ్, నర్సాగౌడ్, దత్తు గౌడ్, గంగాధర్ గౌడ్ మరియు గౌడ సంఘం ప్రతినిధులు, జర్నలిస్టు అంగులీ మాల గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి వేడుకలు...

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి. జి గౌడ్



కోటగిరి/ రుద్రూర్ **ఆగస్ట్ 18,ప్రజాగళం:** రుద్రూర్ మండల కేంద్రంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి గౌడ కులస్తులు పూలమాలలు వేసి ఘన నివాళులార్పించడం జరిగింది. ఈ సందర్భంగా విజి గౌడ్ హాజరై మాట్లాడుతూ.. సామాన్యుల బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గోల్కొండలోని జమీందారుల పెత్తందారులు వాళ్లందర్నీ తరిమికొట్టి వీరోచిత పోరాటం చేసి గోల్కొండ కోటపై జెండాను ఎగరవేయడం జరిగిందిని తెలిపారు. ఈరోజు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై గౌడ కులస్తుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాస్య విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నందున హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరి సునీత చంద్రశేఖర్, ఉప సర్పంచ్ నిస్సార్, గౌడ సంఘం అధ్యక్షులు గుండూరి విఠల్ గౌడ్, గౌడ కులస్తులు సుదర్శన్ గౌడ్, గుండూరి ప్రశాంత్ గౌడ్, రాజు గౌడ్, గుండూరి శ్రీకాంత్ గౌడ్, సుధాకర్ గౌడ్, శ్రీను గౌడ్, రామ గౌడ్, నారా గౌడ్, పత్తి రాము, బీఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంలో భాగంగా 2వ వార్డులో మొక్కల పంపిణీ

## -మున్సిపల్ చైర్‌పర్సన్ గోనె లహరి రఘు ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో హరితహారం కార్యక్రమాన్ని పురస్కరించుకొని మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గోనె లహరి రఘు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఇంటి వద్ద మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనంతో కూడిన ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు భూపేందర్, బండారి శాల ప్రసాద్, నవీన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొని ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

## శ్రీ సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 376వ జయంతి....

## కోటగిరి మండల గీత పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో...



కోటగిరి/ పోతంగల్ ఆగస్ట్ 18,ప్రజాగళం: కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం శ్రీ సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 376 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన మంగళవారం చిత్రపటానికి సొసైటీ సభ్యులు కోటగిరి మండల గౌడ కులస్తులు పూలమాలలు వేసి స్వీట్స్ లు పంచుకొని జయంతిని ఘనంగా జరుపుకొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ మండల ప్రధాన కార్యదర్శి ఏ గంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ కులస్తుల లో పుట్టినప్పటికీ సామాన్యుల , బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి తెలంగాణ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అలాగే తెలంగాణ గోల్కొండలోని జమీందారులు జాకిర్దారులు పెత్తందారులు వాళ్లందర్నీ తరిమికొట్టిన గొప్ప వీరుడు గోల్కొండ కోటపై జెండాను ఎగరవేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన విగ్రహాన్ని విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండి పై ప్రభుత్వం ఆవిష్కరణకు మండల గౌడ కులస్తులు హైదరాబాదుకు తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో కోటగిరి టిసిఎస్ అధ్యక్షులు డి శంకర్ గౌడ్ సెక్రటరీ ఎస్ సాయిబాబా గౌడ్ మాజీ అధ్యక్షులు టి భూమా గౌడ్ మాజీ అధ్యక్షులు ఏ విట్టల్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం మండల అధ్యక్షులు బి వెంక గౌడ్ శ్రీధర్ గౌడ్ రాజా గౌడ్ కల్లుగీత కార్మికులు సాయి కృష్ణ గౌడ్ నరేష్ గౌడ్ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గడ్డపై జంతర్ మంతర్ పోరు బిడ్డ కామ్రేడ్ నేహా




దేశ రాజధాని ఢిల్లీ నగర వీధుల్ని గడగడలాడించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, కేంద్ర సర్కార్ ని దోషిగా నిలబెట్టిన, 23రోజుల నిరాహారదీక్ష, పలు ప్రసంగాలతోనే జంతర్ మంతర్ ని "జాతీయ పోరాట వేదిక"గా మార్చగల్గిన ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఐసా) అధ్యక్షురాలు నేహా బోరా. కొన్ని రోజుల క్రితం ఆర్ఎస్ఎస్ మూక ఆమె మొహం మీద ఇంకు చల్లి అవమానిస్తే "ఆ ఇంకుతోనే చరిత్ర తిరగ రాస్తా" అన్నది కామ్రేడ్ నేహా. లక్షల మంది విద్యార్థుల ప్రొటెస్ట్ కి ప్రతినిధి. ఐతే ఆగస్టు 16న లామకాన్లో తదుపరి 17న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (ఎచ్.సి.యూ)కి హాజరై ప్రసంగించారు. మొదలు ఆమె రోహిత్ వేముల విగ్రహానికి సెల్యూట్ చేసి మాట్లాడుతూ తాము జూలై 20న డిల్లీలో రాజ్యహింసకు గురైనప్పుడు మీరు తెలంగాణ గడ్డపై నిరసించినందుకు జైభీం లాల్ సలాం అంటూ విద్యార్థి లోకాన్ని అభినందించారు. డిల్లీ పోరాటా నంతరం నల్సార్ విద్యార్థులు సాధించిన విజయానికి సెల్యూట్ తెల్పారు. ఓయూ, ఎచ్.సి.యూలు తెలంగాణ సాధన, సిఏఏ, ఎన్.ఆర్.సీ వ్యతిరేక పోరులో అగ్రభాగాన ఉన్నవారంటూ ప్రశంసించారు. దేశ జెన్-జీ ఉద్యమం హిందు ముస్లిం రాజకీయాన్ని ఓడించిందని, బ్రాహ్మణీయ ఫాసిజానికి చెక్ పెట్టగల్గిందన్నారు. ప్రస్తుతం దేశ పిల్లలు తమ మంచి భవిష్యత్తు కోసం పోరు లోన్నరన్నారు. తమ దేశ పర్యటన "జెన్-జీ రైజింగ్" లో భాగంగా చెన్నయ్, నల్సార్, ముంబై, రాంచీ విద్యార్థుల పోరాటాలకు సంఘీభావం కోసమేనన్నారు. తామందరం ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తు, అస్తిత్వం, డిగ్నిటీ కోసం కల్సికట్టుగా పోరాడుదా మంటూ పిలుపునిచ్చారు.

# పిప్రి, మథాని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన





ఆర్మూర్ **ఆగస్ట్ 18,ప్రజాగళం:** మండలం పిప్రి, మథాని గ్రామ పంచాయతీల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీఓ సందర్శించి పరిశీలించారు. సర్పంచ్‌లు, కమిటీ సభ్యుల సమక్షంలో లబ్ధిదారులు, మేస్త్రీలతో మాట్లాడి ఇళ్ల నిర్మాణ పురోగతిని తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు పనుల్లో వేగం పెంచాలని, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. నిర్మాణ పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీఓ తెలిపారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
బుధవారం
19 -08-2026

# క్యూట్‌లో ప్రతిభ ఐఏఎస్ లక్ష్యంగా అడుగులు..



బాన్సువాడ,, ప్రజాగలం : కష్టపడి చదివి, పట్టుదలతో లక్ష్యసాధన దిశగా అడుగులు వేస్తున్న అంబిలిపూర్ నమ్రత జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించింది. చిన్ననాటి నుంచే ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న నమ్రత, అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చదువుతూ విజయాలను అందుకుంటోంది. పదో తరగతిలో 9.8 జీపీఏ సాధించిన నమ్రత, ఇంటర్మీడియట్‌లో నారాయణ కళాశాలలో 970 మార్కులు, 97 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (క్యూట్-యూజీ)లో ప్రతిభ కనబరచడంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఏ ఆంత్రోపాలజీ కోర్సులో ప్రవేశం లభించింది. హైదరాబాద్ యూనివర్సిటీ 2026-27 విద్యా సంవత్సరానికి క్యూట్-యూజీ ద్వారా ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు కల్పిస్తోంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన క్యూట్ పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ ఉన్నప్పటికీ నమ్రత మంచి ప్రతిభ కనబరిచింది. ఐదు సబ్జెక్టుల్లో మొత్తం 1,250 మార్కులకు గాను 620 మార్కులు సాధించింది. దీంతో డిగ్రీతో పాటు పీజీ విద్యను ఐదేళ్లపాటు యూనివర్సిటీలో హాస్టల్ వసతితో అభ్యసించే అవకాశం దక్కింది. తన లక్ష్యం ఐఏఎస్ కావడమేనని నమ్రత తెలిపింది. ఇప్పటికే సివిల్స్ ఆన్‌లైన్ కోచింగ్‌కు అడ్మిషన్ తీసుకున్నానని, భవిష్యత్తులో అత్యుత్తమ ర్యాంకుతో ఐఏఎస్ సాధించి ప్రజలకు సేవ చేయాలనుకుంటున్నట్లు పేర్కొంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించిన తమ కుమార్తె నమ్రత పట్ల తల్లిదండ్రులు అంబిలిపూర్ యశోద, రాజు (సీనియర్ జర్నలిస్ట్) హర్షం వ్యక్తం చేశారు. తమ కుమార్తె లక్ష్యసాధనకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని వారు తెలిపారు. చదువులో రాణిస్తున్న చిన్నారుని పలువురు అభినందనలతో ముంచేత్తుతున్నారు.

# ప్రయాణికులకు అదిరిపోయే శుభవార్త..

## ఒకే టికెట్‌పై ఆర్టీసీ, మెట్రో, ఆటో, క్యాబ్‌లలో ప్రయాణం..

ప్రయాణికులకు వేగవంతమైన, సులువైన సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మీ సేవ ఆధ్వర్యంలో వినూత్నంగా మీ టికెట్ యాప్ ను టీజీఎస్ ఆర్టీసీ అందుబాటులోకి తేనుంది. ఈ యాప్ అందుబాటులోకి వస్తే ఒకే టికెట్ పై బస్సు, మెట్రో, ఆటో, క్యాబ్ లలో ప్రయాణించే అవకాశం ఉంటుంది. ఉమ్మడి ప్లాట్‌ఫామ్‌గా 'మీ టికెట్' యాప్ పనిచేస్తుంది. ఈ యాప్ ద్వారా ప్రయాణికుడు ఒకేచోట ఆర్టీసీ లేదా మెట్రో టికెట్ తో పాటు తమ గమ్యస్థానానికి తగినట్లుగా ఆటో లేదంటే క్యాబ్ ను కూడా ముందస్తుగానే బుక్ చేసుకునే వీలుంటుంది. అంటే ఒకే టికెట్ పై బస్సు లేదా మెట్రో లేదంటే ఆటో, క్యాబ్ లలో ప్రయాణించేఅ వకాశం ఉంటుంది. ఈ విధానం ద్వారా ప్రయాణికులకు సులభంగా, వేగవంతంగా తమ గమ్యస్థానానికి చేరుకొనే అవకాశం ఉంటుందని టీజీఎస్ఆర్టీసీ భావిస్తోంది. ఈ యాప్ లో చెల్లింపుల ప్రక్రియను కూడా చాలా సులభతరం చేశారు. ప్రయాణికులు చెల్లించిన రుసుమును ఆయా రవాణా విభాగాలు, భాగస్వాములకు ఎప్పటికప్పుడు ఆటోమేటిక్ గా జమచేసే ఆధునిక చెల్లింపుల వ్యవస్థ ఇందులో అందుబాటులో ఉంటుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం ఆదా అవ్వడంతోపాటు రవాణా భాగస్వాములకు కూడా లావాదేవీల ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుంది. తెలంగాణలో త్వరలోనే 'మీ సేవ' యాప్‌లో మీ టికెట్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆర్టీసీ సంస్థ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రజారవాణా సేవలైన ఆర్టీసీ, మెట్రో, ఆటో, క్యాబ్.. ఇక నుంచి అన్ని ఒకే యాప్‌లో ప్రయాణికులకు అందుబాటులో ఉండాలనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. దీని ద్వారా ప్రయాణికుడు ఒకేచోట నుంచి ఆర్టీసీ, మెట్రో, ఆటో, క్యాబ్‌లో తన గమ్యస్థానానికి ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని పేర్కొంది. దీని ఛార్జీలను కూడా ప్రయాణికుడు ఆన్‌లైన్‌లో చెల్లించ వచ్చని తెలిపింది.తెలంగాణ ఆర్టీసీ సొంతగా ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేసి నడపనుందని కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతుంది. అయితే, ఈ విషయాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. ఇలాంటి ఆలోచన ఆర్టీసీకి లేదని, భవిష్యత్లో కూడా ఉండదని యాజమాన్యం స్పష్టం చేసింది. ప్రస్తుతం జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని క్లారిటీగా చెప్పేసింది.

# పశువులను తప్పించబోయి.. ఘోర ప్రమాదం..

## 8మంది కూలీలు మృతి.. 32మందికి గాయాలు..

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భింద్ జిల్లాలో కూలీలతో వెళ్తున్న ట్రాలీ వాహనం, ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 8 మంది కూలీలు మృతి చెందగా.. మరో 32 మంది గాయపడ్డారు. గాయపడిన వారందరినీ గోహద్‌లోని ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం గ్వాలియర్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. అయితే, వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లఖింపూర్‌ఖేరీకి చెందిన కూలీలు గ్వాలియర్‌లో వరినాట్లు పూర్తి చేసుకొని సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత తమ గ్రామానికి ట్రాలీ వాహనంలో బయలుదేరి వెళ్తున్నారు. భింద్-గ్వాలియర్ జాతీయ రహదారిపై ఛిమ్కా గ్రామం సమీపంలో రహదారిపైకి వచ్చిన పశువులను తప్పించబోయి డ్రైవర్ ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టడంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద స్థలంలో ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా.. మరో ముగ్గురు మరణించారు.



# లింగ నిర్ధారణ పరీక్షలపై ఉక్కుపాదం మోపాలి.

## కమిటీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ భవేష్ మిశ్రా.



నిజామాబాద్, ఆగస్టు 18 ( ప్రజాగళం ప్రతినిధి ) పుట్టబోయే శిశువు అమ్మాయా, అబ్బాయా అని తెలియజేసేందుకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. పుట్టబోయేది ఆడ శిశువు అని నిర్ధారణ చేసి, గర్భవిచ్ఛిత్తికి పాల్పడడం క్షమించరాని నేరమని, ఇది ఎంతో శోచనీయమని అన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడే వారిని ఎంతమాత్రం ఉపెక్షించకుండా, బాధ్యులపై ఎం.టి.పి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం గర్భస్థపూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లింగ నిర్ధారణ పరీక్షల నిరోధానికి చేపడుతున్న చర్యల విషయమై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకుని నివేదికలు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. నామ్ కే వాస్తేగా సమావేశాలు నిర్వహించి తీర్మానాలు రాసుకోవడంతోనే సరిపెట్టుకోకుండా, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాలపై క్షేత్ర స్థాయిలో గట్టి నిఘా ఉంచాలని అన్నారు. జనన వివరాలను అనుసరిస్తూ ఆడ, మగ నిష్పత్తిలో ఎక్కువ వ్యత్యాసం ఉంటే, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ, భ్రూణ హత్యలు జరుగుతున్నట్లు భావించాల్సి వస్తుందన్నారు. ఈ తరహ వ్యత్యాసం ఎక్కువగా నగరాలు, పట్టణ ప్రాంతాలలోనే కనిపిస్తోందని, దీనిని బట్టి గుట్టు చప్పుడు కాకుండా లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు జరుగుతున్నట్లు తెలుస్తోందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో గట్టి నిఘా ఉంచితే ఈ తరహా అమానవీయ ఘటనలకు ఆస్కారం ఉండదని సూచించారు. ఎన్ని కఠిన చట్టాలు ఉన్నా, వాటి అమలు సక్రమంగా లేకపోతే ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇకపై జిల్లాలో ఎక్కడ కూడా లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు జరుగకుండా గట్టి నిఘా పెట్టాలని, నిబంధలను అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేయాలని, స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

గర్భం దాల్చిన నాటి నుండి గర్భిణీల వివరాలను పక్కాగా నమోదు చేయాలని, వారిలో ఎంతమందికి కాన్పు జరిగిందన్నది పరిశీలించాలన్నారు. గర్భం దాల్చిన మీదట కాన్పు జరగని కేసులను క్షుణ్ణంగా పరిశీలిస్తే, గర్భ నిర్ధారణ, గర్భ విచ్ఛిత్తి ఘటనలను గుర్తించేందుకు ఆస్కారం ఉంటుందని, తద్వారా ఈ చర్యలకు పాల్పడిన స్కానింగ్ సెంటర్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పక్కాగా నిబంధనలు పాటించే స్కానింగ్ కేంద్రాలకే లైసెన్సులు రెన్యూవల్ చేయాలని ఆదేశించారు. పి.సి.పి.ఎన్.డి.టి, ఎం.టి.పీ చట్టాలను ఉల్లంఘించడం వల్ల సమాజంలో స్త్రీ, పురుషుల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతున్నదని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. పుట్టబోయే శిశువు ఆడ, మగ ఎవరైనా సరే, అందరూ సమానమే అని ప్రజల్లో విస్తృతంగా అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, కమిటీ సభ్యులు ఎస్.సిద్దయ్య, బి.ఆంజనేయులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ.

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి.- పోలీస్ కమీషనర్ సాయి చైతన్య వెల్లడి



నిజామాబాద్ క్రైమ్ ఆగష్టు 18( ప్రజా గళం ) పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీస్ ( కానిస్టేబుల్ / సబ్ - ఇన్స్పెక్టర్ ) ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేశామని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య తెలిపారు.కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గల నిరుద్యోగ యువతి, యువకులకు అర్హత కలిగిన అభ్యర్థులకు తెలంగాణ పోలీస్ శాఖ నియామకాలకు ఉపయోగపడే విధంగా ఉచిత పోలీస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అందించబడే గూగుల్ ఫామ్ లింక్ క్యూ ఆర్ కోడ్ ద్వారా దరఖాస్తు ఫారం డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.23 వ తేదీ ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుందన్నారు. నిజామాబాద్ డివిజన్ వారు విజయ రూరల్ ఇంజనీరింగ్ కాలేజ్ మాక్లూర్ పోలీస్ స్టేషన్,ఆర్మూర్ డివిజన్ వారు క్షత్రియ ఇంజనీర్ కాలేజీ ,బోధన్ డివిజన్ వారు జూనియర్ ఇంటర్ డిగ్రీ కాలేజీ లో దరఖాస్థులు ఇవ్వాలన్నారు. పరీక్షా విధానం ఆబ్జెక్టివ్ విధానం లో 200 మార్కులకు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని పైన తెలియజేసిన సెంటర్స్ నందు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు సెప్టెంబర్ 1 వ తేదీ నుండి అక్టోబర్ 31 తేదీ వరకు శిక్షణలో పాల్గొనవచ్చున్నారు.

ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు 2 నెలల శిక్షణ కాలంలో 10 గ్రాండ్ టెస్ట్ లు నిర్వహించబడుతుందన్నారు . అభ్యర్థులందరికి ఉచిత స్టడీ మెటీరియల్ అందించబడుతుందన్నారు.ఇ ది పూర్తిగా ఉచిత కార్యక్రమమని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఎలాంటి సమాచారానికైనా క్రాంతి- 9951943656 , 8712533273. ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆగస్ట్ 24 నుంచి ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్ల బంద్‌ను జయప్రదం చేయండి.

## దిఆటో డ్రైవర్ల జేఏసీ పిలుపు.




నిజామాబాద్,ఆగస్ట్ 18,ప్రజాగళం: రాష్ట్ర ప్రభుత్వం ఆటో, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆటో డ్రైవర్ల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 24 నుంచి జరిగే ఆటో క్యాబ్ స్కూల్ వ్యాన్ డ్రైవర్ల నిరవధిక బంద్ పోస్టర్లను జిల్లా కేంద్రంలోని కోటగల్లీ, ఎన్.ఆర్ భవన్లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి, బీఆర్టియు, సీఐటియు, టీయుసీఐ, ఐఎఫ్టియు యూటీయూసీ, టిఆర్టియు అనుబంధ ఆటో కార్మిక సంఘాల బాధ్యులు హన్మండ్లు, షాదుల్లా, ఉద్ధవ్, గంగాధర్, సుధాకర్, శివకుమార్, రాములు, శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఆటో, క్యాబ్, వ్యాన్ డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఆర్టీసీ యాజమాన్యానికి ఈవీ ఆటోలను ఇవ్వాలనే ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు. ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఓలా ఉబర్ రాపిడో యాప్ లకు బదులుగా ప్రభుత్వమే కొత్త యాప్ ను తీసుకురావాలన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12వేలు ఇవ్వాలన్నారు. రోజువారీగా ప్రజలకు సౌకర్యం కల్పించే ఆటో డ్రైవర్లకు ఈ చలాన్ ల నుంచి మినహాయించాలన్నారు. యాక్సిడెంట్ బీమాను కొనసాగించాలని, 50 సంవత్సరాలు పూర్తయిన డ్రైవర్లకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈనెల 24 నుండి జరిగే ఆటో క్యాబ్ స్కూల్ వ్యాన్ డ్రైవర్ల నిరవధిక బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో జేఏసీ నాయకులు జబ్బర్, హుస్సేన్, విఠల్, అబ్దుల్, గఫార్, సురేందర్, గణేష్, అక్లక్, ఇమ్రాన్, శ్రీనివాస్, రాజు, కృష్ణ ముజీబ్, ఇర్ఫాన్, రఫీయుద్దిన్ , నరసయ్య, ప్రభాకర్, నరేష్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com